జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక






ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ - 1064
-104
Anti-Corruption Bureau, Telangana State
అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం
రోడ్ నెంబర్ 12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034
ఫోన్ నెంబర్ : 040-23251555, 9440446126
ఈ-మెయిల్ : dg_acb@telangana.gov.in

మంగళ వారం 29.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృద్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-36 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

### బాలాలయం నుంచి సలాహలయానికి

# నారసింహుడు

### వైహభవోపేతంగా ముగిసిన మహాకుంభ సంప్రోక్షణ

- ఏకకాలంలో ఏడు గోపురాలకు మహాకుంభాభిషేకం
- యాదాద్రి పునర్నిర్మాణ కర్తలకు సిఎం కెసిఆర్ సన్మానం

**యాదాద్రి, మార్చి 28 (అక్షర వెలుగు):** శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ మహా కుంభసంప్రోక్షణ మహోత్సవం నేత్ర పర్వంగా పూర్తయ్యింది. ఉత్సవమూర్తులను శోభా యాత్రగా ప్రధానాలయంలోకి తీసుకెళ్లిన తర్వాత... మిథున లగ్నాన ఏకకాలంలో ఏడు గోపురాలకు మహాకుంభాభిషేకం, సంప్రోక్షణ పర్వాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్య ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం స్వామి వారి ఆలయంలో ఆరేళ్ల తర్వాత స్వయంభూల దర్శనభాగ్యం కలిగింది. ఉద్ఘాటన క్రతువులో భాగంగా పాంచరాత్ర ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా వైభవోపేతంగా మహాకుంభ సంప్రోక్షణ జరిగింది. ఇందుకు స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన ఈ నెల 21న అంకురార్పణ చేసి.. బాలాలయంలో సప్తాహ్నిక దీక్షా పంచకుండాత్మక యాగం నిర్వహించారు ఉదయం స్వామి వారి నిత్య కైంకర్యాల అనంతరం.. ఉద్ఘాటనకు సంబంధిత క్రతువులను ప్రారంభించారు. యాదాద్రి వేడు కల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబసమేతంగా ఆలయం వద్దకు చేరుకున్నారు. హెలికాప్టర్‌లో నేరుగా యాదాద్రి చేరుకున్న ఆయన.. ఆలయంపై విహంగ వీక్షణం (మిగతా 2వ పేజీలో)



### రాష్ట్రపతి భవన్‌లో అవార్డుల కార్యక్రమం

- 74మందికి అవార్డుల ప్రదానం చేసిన రాష్ట్రపతి
- అవార్డు అందుకున్న భారత్ బయోటెక్ ఎండీ కృష్ణా ఎల్లా



**న్యూఢిల్లీ, మార్చి 28 (అక్షర వెలుగు):** రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానం కార్యక్రమం జరిగింది. దేశ రాజధాని న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల కార్యక్రమం ఘనంగా జరిగింది. బీజేపీ మాజీ సీఎం కళ్యాణ్‌సింగ్‌కు మరణానంతరం ప్రకటించిన పద్మ విభూషణ్ అవార్డును ఆయన కుమారుడు రాజ్‌వీర్ సింగ్ అందుకున్నారు. అలాగే పద్మ భూషణ్ అవార్డును భారత్ బయోటెక్ ఎండీ కృష్ణా ఎల్లా, సీఎండీ సుచిత్రా ఎల్లా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అందుకున్నారు. టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత నీరజ్ చొప్రా సహా పలువురు క్రీడాకారులు పద్మ అవార్డులు అందుకున్నారు. క్రీడాకారుడు (మిగతా 2వ పేజీలో)



### మోడీ,యోగి జోడీని ఎవరూ విడదీయలేరు. గవర్నర్ ఆనందీబెన్ వ్యాఖ్యలు

**లక్నో,మార్చి 28 (అక్షర వెలుగు):** ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ ప్రధాని, యూపీ సీఎంలపై ప్రశంసాత్మక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జోడీని ఎవరూ విడదీయలేరని ఆనందీబెన్ పటేల్ వ్యాఖ్యానించారు. 35 ఏళ్ల తర్వాత బీజేపీ వరుసగా (మిగతా 2వ పేజీలో)

### గోవా సిఎంగా ప్రమోద్ సావంత్ ప్రమాణం

#### హాజరైన ప్రధాని మోడీ,కేంద్రమంత్రులు

**పనాజీ, మార్చి 28 (అక్షర వెలుగు):** గోవా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమోద్ సావంత్ రెండోసారి సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. గోవా గవర్నర్ పీఎస్ శ్రీధరన్ పిళ్ళై సావంత్‌తో ప్రమాణం చేయించారు. ప్రమోద్ సావంత్ మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రధాని మోదీతోపాటు ఇతర బీజేపీ నేతలుహాజరయ్యారు. రాష్ట్ర రాజధాని నగరమైన పనాజీ సమీపంలోని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తదితరులు (మిగతా 2వ పేజీలో)

### బాలిక హత్యపై మహిళా కమిషన్ విచారం

#### కేసును స్వీకరించిన మహిళా కమిషన్



**హైదరాబాద్, మార్చి 28 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లాలో బాలిక హత్య కేసు ఘటనను సుమోటోగా స్వీకరిస్తున్నామని తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. తక్షణమే దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకునే విధంగా కమిషన్ కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు కమిషన్ కార్యాలయం సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. 15 సంవత్సరాల బాలికను హత్య చేయడం దారుణమని, మనుషుల్లో మానవత్వం లోపించి ఇలాంటి ఘటనలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహకారంతో నిందితులను గుర్తించి శిక్షించడంతో పాటు బాలిక కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి దుండగుల బారీ నుంచి రక్షించబడాలంటే బాలికలు, మహిళలు స్వీయ రక్షణ పద్ధతులు పాటించి ప్రాథమిక రక్షణ పొందాలనిచైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి సూచించారు.

### యాదాద్రికి గవర్నర్‌ను ఆహ్వానించకపోవడం సరికాదు

#### సొంత డబ్బుతో పునర్నిర్మాణం చేసారా: డికె



**హైదరాబాద్, మార్చి 28 (అక్షర వెలుగు):** గవర్నర్ తమిళిసైని యాదాద్రి ప్రారంభోత్సవానికి అహ్వానించక పోవడం కేసీఆర్ దురహంకారానికి నిదర్శమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. కేసీఆర్ సొంత భూమిలో ఆలయ నిర్మాణం చేసినట్టు, సొంత పార్టీ నాయకులను ఆలయ శంకుస్థాపనకు పిలుచుకున్నాడన్నారు. ప్రభుత్వ ధనంతో చేసిన పనులను సొంతంగా బావించడం తగదన్నారు.ఎంతో ప్రాముఖ్యత కలిగిన యాదగిరిగుట్ట పేరును మార్చి ప్రజల మనోభావాలు దెబ్బ తీశాడన్నారు. మహిళలను గౌరవించలేని కేసిఆర్ కు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చునే అర్హత లేదని డీకే అరుణ అన్నారు. యాదాద్రిని కేసీఆర్ సొంత ఖర్చులతో నిర్మించలేదన్నారు. యాదగిరిగుట్ట కేసీఆర్ సొంత ఆస్తి కాదన్నారు. ప్రజల డబ్బుతో నిర్మించి ఇంతగా ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. ఇకపోతే యాదాద్రి పునర్ నిర్మాణానికి మూహుర్తం పెట్టిన చినజీయర్... లేకుండానే దేవాలయ పున:ప్రారంభం జరిగింది. పిలిస్తే వెళ్తా.. (మిగతా 2వ పేజీలో)

### టీఎస్ ఎంసెట్-2022 నోటిఫికేషన్ విడుదల

- ఏప్రిల్ 6 నుంచి మే 28వరకు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

TS EAMCET

**హైదరాబాద్, మార్చి 28 (అక్షర వెలుగు):** టీఎస్ ఎంసెట్-2022 నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 6 నుంచి మే 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంసెట్ కన్వీనర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు రూ. 400, మిగతా కేటగిరిల అభ్యర్థులు రూ. 800 చెల్లించి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలి. ఇంజినీరింగ్, మెడికల్ ప్రవేశ పరీక్ష రాసే ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు రూ. 800, మిగతా కేటగిరిల అభ్యర్థులు రూ. 1600 చెల్లించి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలి. అగ్రికల్చర్, మెడికల్ ఎగ్జామ్‌ను జూన్ 14, 15వ తేదీల్లో, ఇంజినీరింగ్ ఎగ్జామ్‌ను 18, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నారు

# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

#### మూతపడ్డ పలు ప్రభుత్వ కార్యాలయాలు • సమ్మెలో పాల్గొన్న బ్యాంకింగ్, కార్మిక సంఘాలు

**న్యూఢిల్లీ, మార్చి 28 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ కార్మిక సంఘాలకు చెందిన సంయుక్త ఫోరమ్ ఇచ్చిన పిలుపు మేరకు రెండు రోజుల దేశవ్యాప్త సమ్మె సోమవారం ఉదయం ప్రారంభమైంది. కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన సమ్మెలో బ్యాంక్ ఉద్యోగులు, ఇతర కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది అధికారిక, అనధికారిక కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని ఆల్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అమర్జీత్ కౌర్ తెలిపారు. జార్ఖండ్, చత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్‌లోని మొత్తం కోల్ మైనింగ్ బెల్ట్‌లోని కార్మికులు నిరసనలో పాల్గొన్నారని ఆమె పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను, బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు 2021కి వ్యతిరేకంగా బ్యాంక్ యూనియన్లు నిరసన తెలుపుతున్నాయి. కేరళలో బంద్ ప్రభావం అధికంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా సేవలు నిలిచిపోయాయి. సమ్మె నుండి అత్యవసర సేవలను మినహాయించారు. రైల్వే స్టేషన్స్, ఆస్పత్రులు వెళ్లే ప్రయాణికుల కోసం పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పశ్చిమబెంగాల్‌లో పలు ప్రాంతాల్లో కార్మిక సంఘాలు ఆందోళన చేపట్టాయి. పలువురు వామపక్ష కార్యకర్తలు కోల్‌కతాలోని జాదవ్‌పూర్, డుమ్‌డుమ్, బారాసత్, బెల్గారియా, జోరునగర్, దోమ్‌జూర్ ప్రాంతాల్లోని రైల్వే ట్రాక్‌లపై బైఠాయించారు. గోల్‌పార్క్, లేక్ టౌన్, బగౌతియాలతో పాటు కోల్‌కతాలోని పలు ప్రాంతాల్లో రహదారులను దిగ్బందించారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరుకావాలని మమతా బెనర్జీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాల్లోనూ సమ్మె కొనసాగుతోంది.




### పసిబిడ్డను అమ్మిన ఘనులు

#### పుట్టిన బిడ్డను 2లక్షలకు అమ్మిన తండ్రి

**ఏలూరు, మార్చి 28 (అక్షర వెలుగు):** నవమాసాలు మోసి కన్న బిడ్డను తమ అవసరాలకు అమ్మేస్తున్న ఘటనలు ఎక్కువ కావడం ఆందోళన కలిగిస్తోంది. పసిబిడ్డ విక్రయ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అశ్వారావుపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మార్చి 3 వ తేదీన ప్రసవించిన పసిబిడ్డను విక్రయించాడో తండ్రి. చెందిన చింతలపూడి మండలం అల్లిపల్లి గ్రామానికి చెందిన చిలకమ్మ అనే మహిళ ఓ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి ప్రసవించిన మత్తులో ఉండగానే భర్త అరుణ్ కుమార్,అత్త ఘంటా మేరీ కలిసి శిశువును విశాఖకు చెందిన ఓ వ్యక్తికి 2 లక్షలకు అమ్మేశారు. చింతలపూడి మండలానికి చెందిన ఆర్ఎంపీలు బుచ్చిబాబు, శ్రీనివాస్, అశ్వారావుపేటకు చెందిన ప్రశాంతి అనే మహిళ సహకారంతో శిశువు విక్రయం జరిగినట్టు తెలుస్తోంది. చింతలపూడికి చెందిన అంగన్ వాడీ టీచర్ సమాచారంతో, అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు చింతలపూడి శిశు సంక్షేమ శాఖ అధికారులు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ అరుణ తెలిపారు.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# భారతదేశంలో ఓ అద్భుతం యాదాద్రి

భారతదేశ ఇతిహాసంలో ఓ మహాద్భుతం ఆవిష్కృతం అయ్యింది. దేశానికి తలమానికంగా ఓ అద్భుత శిల్ప కళానిలయంగా యాదాద్రి రూపుదిద్దుకుంది. గత ఆరేళ్లుగా అహరహం శ్రమించిన కళాకారుల సృష్టి కళ్లకు సాకారమయ్యింది. అపరబ్రహ్మలా శ్రమించిన తెలంగాణ సిఎం కెసిఆర్ కల సాకారమయ్యింది. శిల్పాలే అచ్చెరువొందేలా..అహో కెసిఆర్ అంటూ స్వాగతించేలా శిల్పసౌందర్యం అద్భుతంగా నిలిచింది. యాదాద్రి ఓ మహాద్భుతం..ఓ మహా యజ్ఞం..ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అలనాటి ఆలయాల సరసన యాదాద్రిని నిలిపే ప్రయత్నంలో కట్టిన ఓ మహా కట్టడం. చాళుక్యుల కాలంలో తమిళనాట నిర్మించిన ఆలయ నిర్మాణా లు నేటికీ చెక్కు చెదరకుండా అద్భుత కట్టడాలుగా ఉన్నాయి. అక్కడి శిల్పకళ అత్యద్భుతం. కృష్ణశిల్ప కళాసౌరభాలు. సప్తగోపురాలు.. ప్రాకారాలు.. బాహ్య ప్రాకారాలు.. మాడ వీధులు.. శ్రీవైష్ణవ విశిష్టతను చాటి చెప్పే 12 ఆళ్వార్ మహాస్తంభాలు.. కాకతీయ మహారాజుల రాజసాన్ని చాటిచెప్పే సంప్రదాయ స్తంభాలు... వాటిపైన 55 అడుగుల ఎత్తులో స్వర్ణగోపురం.. శివాలయం వీధిలో ప్రపంచంలోనే అతి ఎత్తైన యాదాద్రి క్షేత్రపాలక ఆంజనేయస్వామి కాంస్య విగ్రహం..యాదాద్రిలో ఎటు చూసినా పచ్చదనం.. మానసిక ఉల్లాస భరిత ఉద్యానవనాలు.. సకల సదుపాయాలతో కూడిన వసతి గృహాలు...రాతికి రాతికి మధ్య ఎన్నో శిల్పాలు. మన సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి. అయితే ఆనాడు రాజులు ఆలయాలను నిర్మించి ఘనుతి కెక్కితే...నేటి మన మారాజు కెసిఆర్ ఈ ఆలయం నిర్మించి అంతకుమించిన చరిత్ర సృష్టించారనే చెప్పాలి. స్వాతంత్ర్యానంతరం ఓ అద్భుత ఆలయ నిర్మణాం జరగడం బహుశా ఇదే ప్రథమం. ఆరేళ్ల కృషి తరవాత ఆలయంతో పాటు..స్వయంభువు అయిన శ్రీలక్ష్మీనారా సింహులు భక్తులకు ఇక నిరంతరంగా దర్శనమీయ బోతున్నారు. ఇక్కడ ఓ ఆలయం నిర్మణమే కాదు..ఓ అద్భుత శిల్ప స్పౌదంర్యమే కాదు.. యాదాద్రి ఓ అద్భుతా యాత్రా క్షేత్రంగా దేశంలో విరాజిల్ల నుంది. అక్కడెక్కడో ఉన్నగోదావరి ఎదురుక్కి కొండల రాయుడు నారసింహుడి పాదాలను తాకడం మరో విశేషం. శిలలపై శిల్పాలు చెక్కినారు..మనవారు సృష్టికే అందాన్ని తెచ్చినారు.... అన్నరీతిలో అపర చాళు క్యుడిలా..కాకతీయ సామ్రాట్టులా.. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన మహాయజ్ఞం సంపూ ర్ణమయ్యింది. సంకల్పం సాకారం అయ్యింది. ఏ ముహూర్తానా ఆ యాద్రాద్రీ శుడు కెసిఆర్ను ఆదేశించారో.. లేక ఆయన మదిలో ఎ ముహూ ర్తాన ఆ సంకల్పం కలిగిందో కానీ ఆహో... ఆంధ్రభోజా అని కీర్తించాలా..ఓ అద్భుత సుదంర దృశ్యం భక్తులకు దర్శనమిస్తోంది. కెసిఆర్ను ఎరిగిన వారికి ఆయన సంకల్పబలం గురించి తెలిసిన వారికి.. తెలియని వారికి ఆయనో చరిత్రకారుడిగా నిలిచి పోతారు.

ఎడిటర్

# కరాటేతోనే ప్రతిఒక్కరికీ ఆత్మరక్షణ

ఎస్.ఐ రాంబాబు



నాగార్జునసాగర్, మార్చి 28( అక్షర వెలుగు): నేటి సమాజంలో కరాటే తోనే ప్రతిఒక్కరికీ ఆత్మరక్షణ ఉంటుందనీ ఎస్ఐ.బి. రాంబాబు అన్నారు. సోమవరం నాగార్జున సాగర్ స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఈనెల 30 నుండీ హిల్ కాలనీ లోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో ప్రారంభ మవుతున్న కరాటే శిక్షణ కరపత్రం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరిగే దాడులను సమర్థవంతంగా ఎదురుకునెందుకు కరాటే శిక్షణ ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. శారీరక ఎదుగుదల తోపాటు కరాటే లో టెక్నిక్స్, డిఫెన్స్ వంటి శిక్షణ ద్వార ఆత్మస్థైర్యం పెరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు కరాటే శిక్షణ పొందాలని అప్పుడే ఎవరికి వారు భద్రతగా ఉండగలుగుతారు అన్నారు. తల్లిదండ్రులు కూడ పిల్లలకు వేసవి కాలం నేపథ్యం లో శిక్షణ పొందేలా ప్రోత్సహించడం మంచిదని సూచించారు. ప్రతీ ఒక్కరు అప్రమత్తం గా ఉన్నప్పుడే ఎలాంటి అవాంచనయ ఘటనలు జరగవని అన్నారు. శిక్షణ ను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసి లు జాని, రాజు, కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్, గడ్డం శ్రీను, మాతంగి ఎసు తదితరులు ఉన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు



ఇబ్రహీంపట్నం, మార్చి28 (అక్షర వెలుగు): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్ప పహాడ్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. టీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి,తెరాస పార్టీ మండల అధ్యక్షులు చిలకల బుగ్గరాములు, టీఆర్ఎస్వీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన వంతు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని,స్వామివారి కృపకు,శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీర్వాదాలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలనికోరారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అతిథులు, అనేక మంది ఆహ్వానితులు, భక్తుల మధ్య శ్రీమాన్ తిరుమల వింజమూరు రామానుజచార్యులు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణం జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామల హంసమ్మ యాదగిరి రెడ్డి,ఉప సర్పంచ్ మహమ్మద్ మునీర్,తెరాస పార్టీ గ్రామం అధ్యక్షులు ఉడుతల జలందర్ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ బూడిద మల్లా రెడ్డి,తెరాస మండల నాయకులు సామల శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు కో- ఆప్షన్ సభ్యులు ఉడుతల సతీష్ గౌడ్,బూడిద భరత్ రెడ్డి,ఉడుతల శంకరయ్య గౌడ్,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నిట్టు వీరయ్య,ఏర్పుల యాదయ్య,జంగిలి మహేష్,శంకర్,బుట్టి శ్రీనివాస్, మహాపిల్,కిషన్,జంగిలి శివ,శేకర్,బలుదేవ్ రెడ్డి,ఏనుగు నరేందర్ రెడ్డి యాదయ్య, తెరాస పార్టీ నియోజకవర్గం యువజన అధ్యక్షులు జెర్కొని రాజు, బద్రీనాథ్ గుప్తా,నిమ్మల ప్రసాద్,మనీష్,పి రాజ్ కుమార్,ఏనుగు టిల్లు,వీరేష్ ముదిరాజ్, శివ రెడ్డి నిట్టు మధు, బుట్టి చంటి,గ్రామస్థులు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో అవార్డుల కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి..) నీరజ్ చోప్రా, శాస్త్రీయ గాయకుడు ప్రభా అత్రే, నటుడు విక్టర్ బెనర్జీ సహా 74 మందికి రాష్ట్రపతి అవార్డులను అందించారు. ఈ సంవత్సరం, 128 పద్మ అవార్డులను కేంద్రం ప్రకటించగా.. తొలి విడుత పంపిణీ కార్యక్రమం ఈ నెల 21న జరిగింది. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కల్యాణ్ సింగ్ (మరణానంతరం), శాస్త్రీయ గాయకుడు ప్రభా అత్రేకు పద్మ విభూషణ్, నటుడు విక్టర్ బెనర్జీ, భారత్ బయోటెక్ ఎండీ కృష్ణ ఎల్ల, ఆయన సతీమణి సుచిత్ర ఎల్లా పద్మ భూషణ్ అవార్డులను అందుకున్నారు.టోక్యో ఒలింపిక్స్ జావెలిన్ త్రో బంగారు పతక విజేత నీరజ్ చోప్రా, టోక్యో పారాలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ షట్లర్ ప్రమోద్ భగవత్, జావెలిని త్రోయర్ సుమిత్ అంటిల్, ప్రముఖ గాయకుడు సోను నిగమ్‌తో పాటు పలువురు ప్రముఖులు రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. అలాగే ఐర్లాండ్‌కు చెందిన ప్రొఫెసర్ రట్జర్ హోస్ట్‌కు ఐరిష్ పాఠశాలల్లో సంస్కృతానికి ప్రాచుర్యం కల్పించడంలో చేసిన కృషికి సైతం రాష్ట్రపతి పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన వారికి కేంద్రం అవార్డులను ప్రకటిస్తున్నది. ఈ ఏడాది జాబితాలో నాలుగు పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 107 పద్మశ్రీ అవార్డులను కేంద్రం ప్రకటించింది. 34 మంది మహిళలు, 13 మందికి మరణానంతరం పద్మ అవార్డులు దక్కాయి. అలాగే విదేశీయులతో పాటు పలువురు ప్రవాస భారతీయులను సైతం కేంద్రం పద్మ అవార్డులతో సత్కరించింది.

# యాదాద్రి పునర్ ప్రారంభానికి స్థానిక ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పిలవకపోవడం సరికాదు

ఆర్‌కె ప్రవీణ్



ఇబ్రహీంపట్నం, మార్చి28 (అక్షర వెలుగు): యాదాద్రి పునర్ ప్రారంభానికి స్థానిక భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని పిలవకపోవడం సరికాదని ఇబ్రహీంపట్నం యువజన కాంగ్రెస్ నాయకులు ఆర్ కే ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని అలాంటి ఇ వ్యక్తిని ప్రోటోకాల్ పాటించకుండా పిలవకపోవడం దారుణమన్నారు. కేవలం అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలను మాత్రమే ఆహ్వానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .దేవస్థానం వద్ద కూడా కెసిఆర్ బహు నీచపు రాజకీయాలు చేయడం చాలా బాధాకరమని అన్నారు. రానున్న ఎలక్షన్స్ లో కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు ఈ నీచకపాలనను తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు.

# నిమ్స్‌లో కాంట్రాక్ట్ నర్సుల ఆందోళన

హైదరాబాద్,మార్చి 28 (అక్షర వెలుగు): నిమ్స్ ఆస్పత్రిలో స్టాఫ్ అండ్ కాంటాక్ట్ నర్సుల ఆందోళన చేపట్టారు. సీనియారిటీ ఆధారంగా పర్మినెంట్ చేయాలని, ప్రస్తుతం ఉన్న జీతాలతో కుటుంబాలు నెట్టుకు రావడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం నిరసనకు దిగారు. దాదాపు పన్నెండు ఏళ్ల నుంచి ఇక్కడే పని చేస్తున్నామని మొత్తం 423 మంది నర్సులు ఉన్నారని వారు వెల్లడించారు. అంతే కాకుండా ఇందులో 36 మంది గర్భిణీ మహిళలు ఉన్నారన్నారు. జీతాలు పెంచాలని ఆరు నెలలు మేయర్నిటీ లీవ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిమ్స్ ఎమ్ ఎస్ కు తమ సమస్యలను పరిష్కరించాలని సంప్రదించగా మీరంతా కేవలం దిన కూలీలు అంటూ నిర్లక్ష్యం గా సమాధానం చెప్తున్నారని వారు మండిపడ్డారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అయితే కరోనా కాలంలో సైతం వెనుకడుగు వేయకుండా ఎంతో మంది ప్రాణాలు కాపాడిని వైద్యసిబ్బందికి ఇలాంటి పరిస్థితి రావడం దయనీయమైందని కొందరు అంటున్నారు.

# యాదాద్రికి గవర్నర్ ఆహ్వానించకపోవడం సరికాదు

సొంత డబ్బుతో పునర్నిర్మాణం చేసారా: డికె

(మొదటి పేజీ తరువాయి..) లేకుంటే చూసి ఆనందిస్తానని చినజీయర్ స్వామి చెప్పినా.. తమ మధ్య గ్యాప్ వచ్చిందని ఎవరన్నారని కేసీఆర్ ప్రశ్నించినా.. ఇద్దరి మధ్య ఏదో జరిగిందన్న ప్రచారం మరింత బలపడింది. ప్రారంభోత్సవ మూహుర్తం కూడా స్వామిజీ చెప్పినట్టే జరిగింది. స్వామి పెట్టిన మూహుర్తానికే ఆలయ ప్రారంభోత్సవం జరుగుతుందని సాక్షాత్తూ అధికారులే.. అధికారికంగా చెప్పుకొచ్చారు. ప్రారంభోత్సవానికి మాత్రం చినజీయర్‌కు ఆహ్వానం అందకపోవడంపై చర్చ జరుగుతోంది. సమతామూర్తి విగ్రహావిష్కరణలో యాక్టివ్‌గా ఉన్న కేసీఆర్.. చాలాసార్లు పనులను కూడా పరిశీలించారు. అయితే ప్రధాని మోడీ పర్యటన తర్వాత పరిస్థితులు మారిపోయాయని ప్రచారం జరుగుతోంది.

## మోడీ,యోగి జోడీని ఎవరూ విడదీయలేరు. గవర్నర్ ఆనందీబెన్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి..) రెండోసారి అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిందని ఆమె తెలిపారు. యూపీ వాసులు సూరత్ నగరంలో స్థిరపడినా వారు యూపీ వచ్చి ఎన్నికల్లో మద్దతు ఇచ్చారని ఆమె పేర్కొన్నారు.గుజరాత్ రాష్ట్రంలోని ఓల్పాడ్ తాలూకాలోని వడోద్‌లో సమస్త పటీదార్ ఆరోగ్య ట్రస్ట్ ఏర్పాటు చేసిన కిరణ్ మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేయడానికి ఆనందీబెన్ పటేల్ సూరత్ నగరానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవ్య, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ కూడా పాల్గొన్నారు.'మీ కుమార్తెలకు గర్భాశయ కేన్సర్‌కు వ్యతిరేకంగా టీకాలు వేయించాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను అని గవర్నర్ పటేల్ ప్రజలను కోరారు.

## గోవా సిఎంగా ప్రమోద్ సావంత్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి..)హాజరయ్యారు. ఇటీవల గోవాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 20 సీట్లను గెలుచుకుంది. 40 సీట్లున్న గోవాలో బీజేపీ 20 సీట్లు సాధించగా, మహారాష్ట్రవాదీ గోమాన్‌తక్ పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ముగ్గరు స్వతంత్ర అభ్యర్థులు బీజేపీకి మద్దతుగా నిలిచారు.

# టిబి.ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగ దిర్సంపల్లిలో ర్యాలీ

ఏఎన్ఎం ప్రమీల



వికారాబాద్, మార్చి28 (అక్షర వెలుగు): టిబి.ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో స్థానిక ఏ ఎన్ ఎం ప్రమీల అధ్వర్యంలో సర్పంచ్ శాంత కొండా రెడ్డి తో కలిసి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏ ఎన్ ఎం ప్రమీల మాట్లాడుతు... ఈ నెల మార్చి 24 నుండి ఏప్రిల్ 14 వరకు టి.బి.ముక్త్ భారత్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. వెల్నెస్ సెంటర్స్ ప్రారంభమైనా సబ్ సెంటర్ల గ్రామాల నుండి ప్రతి రోజు ఒక ఎం ఎల్ హెచ్ పి, సిహెచ్ ఓ, ఏ ఎన్ ఎం లేదా ఆశా వర్కర్ గాని కొన్ని ఇండ్లు సర్వే చేసి అనుమానిత క్షయ వ్యాధి కేసులను గుర్తించి, ఆయొక్క కేసులను సంబంధించిన ఆసుపత్రులకు విధి గా ప్రతి రోజు పంపవలేని పేర్కోన్నారు. ఇందులో క్షయవ్యాధి గ్రస్థుల కుటుంబ సభ్యులు, పాత కేసులు, కోవిడ్ కేసులు, హెచ్.ఐ.వి కేసులు, షుగర్ కేసులు, పొగాకు మరియు కాన్సర్ పేషెంట్లకు మొదటి ప్రిఫరెన్స్ ఇవ్వవలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శిరీష హన్మంతు, కార్యదర్శి మొగులయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఫోటోలు. దిర్సంపల్లి గ్రామంలో టిబి వ్యాధి పై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు. ఫ్లకార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు.

# బాలాలయం నుంచి సలాహలయానికి నారసింహుడు



(మొదటి పేజీ తరువాయి..) చేశారు. పంచకుండాత్మక యాగం పూర్ణాహుతి అనంతరం.. బాలాలయం నుంచి వేదమంత్రోశ్చరణల నడుమ స్వామివారి సువర్ణమూర్తుల శోభాయాత్ర వైభవంగా సాగింది. సీఎం కేసీఆర్ పట్టువస్త్రాలు ధరించి?.. నేరుగా వచ్చి సతీసమేతంగా శోభయాత్రలో పాల్గొన్నారు.బాలాలయం నుంచి బయలుదేరిన శోభాయాత్రవైభవంగా శోభాయాత్ర సాగింది. స్వామివారి శోభాయాత్రలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, అర్చకులు, వేద పండితులు పెద్దఎత్తున శోభాయాత్రలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్‌తో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా స్వామివారి పల్లకిని తలా కాసేపు మోశారు. ఆరేళ్ల తర్వాత స్వామివారు బాలాలయం నుంచి మంగళవాద్యాలు, మహిళల కోలాటాల నడుమ.. ప్రధానాలయంలోకి ప్రవేశించారు. తూర్పు రాజగోపురం



ద్వారా ప్రధానాలయంలోకి స్వామివారు ప్రవేశించారు. ప్రధానాలయం చుట్టూ శోభాయాత్రగా ఉత్సవమూర్తుల ప్రదక్షిణలు నిర్వహించారు.ఏడు రాజగోపురాలపై ఉన్న స్వర్ణ కలశాలకు ఏకకాలంలో 92 మంది రుత్వికులతో.. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు.. కుంభాభిషేకం, సంప్రోక్షణ గావించారు. దివ్య విమానంపై సుదర్శన చక్రానికి సీఎం కేసీఆర్ సమక్షంలో వేదమంత్రోచ్చరణ నడుమ సంప్రోక్షణ క్రతువు వైభవోపేతంగా జరిగింది. శ్రీ సుదర్శన స్వర్ణచక్రానికి సీఎం సమక్షంలో యాగజలాలతో సంప్రోక్షణ నిర్వహించారు. మహాకుంభ సంప్రోక్షణ మహోత్సవం తర్వాత అందరూ.. ప్రధానాలయంలోని మండపంలోకి చేరుకున్నారు. ఉపాలయాల్లో ప్రతిష్ఠా మూర్తులకు మహా ప్రాణన్యాసం నిర్వహించారు. సీఎం కేసీఆర్ దంపతులు స్వామివారికి ప్రథమారాధన చేశారు. అనంతరం అర్చకులు ఆరగింపు సేవ చేశారు. తర్వాత తీర్థ, ప్రసాద గోష్టి జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఈ మహాపర్వంలో పాల్గొని స్వామివారిని సేవించుకుని తరించారు. ఒకనాటి



గుహాలయం నేడు ఆధ్యాత్మికకళాకాంతులతో అద్భుత దివ్యక్షేత్రంగా రూపుదిద్దుకోవటంలో భాగస్వాములైన వారందరినీ ప్రభుత్వం ఘనంగాసన్మానించింది. వాస్తుశిల్పులు,స్థపతులుసహా ఎంతో మంది ఆలయ పునర్నిర్మాణంకోసం నిరంతరం శ్రమించి.... ప్రపంచస్థాయిక్షేత్రన్ని రూపుదిద్దారు. ఇందులోప్రధాన భూమిక పోషించిన ఆలయఈవో గీత, యాడాఉపాధ్యక్షుడు కిషన్‌రావు, ఆర్కిటెక్ట్ ఆనందసాయి, స్థపతిసుందర రాజన్ సహా ఆలయ నిర్మాణభాగస్వాములైన వారందరి అధికారులు, శిల్పులు, స్వర్ణ, వడ్రంగి కళాకారులని ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రులు శాలువాలతో సన్మానించి, అభినందనలుతెలిపారు. వైటీడీఏ వైస్ ఛైర్మన్ కిషన్‌రావును సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా సన్మానించారు. మహోజ్వలఘట్టానికి కారకుడైన సీఎం కేసీఆర్‌ను దేవస్థానం తరపున యాడా అధికారులు, మంత్రులు ఆత్మీయంగా సత్కరించారు.అనతరం 'యాదాద్రి- ది సేక్రెడ్ ఎబోడ్'.. కాఫీ టేబుల్ బుక్‌ను సీఎం ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్‌తో ప్రజాప్రతినిధులంతా ఫొటోలు తీసుకున్న తర్వాత.. యాగశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు. సాయంత్రం ఏడున్నర నుంచి.. శాంతి కళ్యాణం, ఆచార్య, రుత్విక్ సన్మానం, మహదాశీర్వాదం, పరిసమాప్తి ఉంటుంది.

# పోషకాహార ఫలితాలను మెరుగుపరచడమే పోషన్ అభియాన్ ప్రధాన లక్ష్యం

కార్యక్రమంలో సర్పంచ్ నందిపాటి రాధా రమేష్, ఎంపిటీసి భీమనపల్లి సైదులు



మునుగోడు, మార్చి 28 (అక్షర వెలుగు): కిష్టాపురం గ్రామంలో అంగన్వాడీ 1 సెంటర్‌లో పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నందిపాటి రాధా రమేష్ మాట్లాడుతూ.. పోషన్ అభియాన్ ద్వారా పిల్లల కౌమారదశలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడానికి చేపడుతున్న కార్యక్రమని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎంపిటీసి భీమనపల్లి సైదులు మాట్లాడుతూ.. సరైన పోషణ, ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పోషణ లోపం ఏ ఊరిలో ఉండకూడదని పోషన్ అభియాన్ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా సామూహిక స్త్రీమంతాలు, అన్నప్రసన్న, పుట్టినరోజులు వేడుకలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి భీమనపల్లి సైదులు, అంగన్వాడీ టీచర్ మంజుల, ఆయా లక్ష్మమ్మ, బాలింతలు, గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# జహంగీర్ పీర్ దర్గా లో కాంట్రాక్టర్‌ల దందా

డబ్బు లేనిది గుడికి ఎందుకొచ్చావమ్మ అంటూ పేత్తనం

అడిగేవారు లేక అయోమయంతో ఆగమౌతున్న భక్తులు

షాద్నగర్, మార్చి28 (అక్షర వెలుగు): జేపీ దర్గాలో కొన్నీ వందల సంవత్సరాల నుండి కుల మతాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశ నలుమూలల నుంచి ఎంతో భక్తితో జే పీ దర్గా కు ఎంతో మంది భక్తులు వస్తుంటారు ఐతే ఇదే అదనుగా చూసుకుని అక్కడున్న కొందరు వ్యక్తులు కాంట్రాక్టర్ల పేరిట అక్కడికి వచ్చే భక్తుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు వీరిని అడిగేవారు లేరు సాధారణంగా ఏ గుళ్లలో ఐన ఆలయదర్శనానికి ఎంతో కొంత రుసుముతో టోకన్ ఉంటుంది కానీ ఇక్కడ అవేవి ఉండవు వారి చేతిలో ఉన్న పుస్తకంలో పెన్ను పెట్టి రాసినంత ఇవ్వవలసిందే ఉన్నొడు లేనోడు అని ఏమీ లేదు వాళ్ళు అడిగినంత ఇవ్వవలసిందే డబ్బు ఉన్న వారు ఇస్తారేమో కానీ రోజు కూలీపని చేసుకుని బ్రతికే మాలాంటి పేదల పరిస్థితి ఏమిటని అడిగినంత ఇచ్చే స్థోమత లేదని తమకు తోచినంత ఇస్తామంటూ ప్రాధేయపడితే అక్కడున్న వారు తమపై దురుసుగా ప్రవర్తిస్థున్నారు తమ భాధను భగవంతుడికి మొరపెట్టుకుందాం అని ఎంతో భక్తితో ఇక్కడకి వస్తే వీరి భాద ఎక్కువవుతుంది అని భక్తులు వాపోతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి జేపీ దర్గా దేవాలయం గర్భగుడి ద్వారం దగ్గర భక్తుల దగ్గర అక్రమంగా డబ్బులు వసూలు చేసే కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేసిన న్యూ బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థులు




వికారాబాద్, మార్చి28 (అక్షర వెలుగు): వేసవి కాలం ని దృష్టిలో పెట్టుకొని వేసవి దాహం తీర్చాలని ఉద్దేశంతో వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణంలో గల న్యూ బ్రిలియంట్ హై స్కూల్ లో చదువుతున్న రాకొండ గ్రామ విద్యార్థులు కలిసి సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఒంటిపూట బడులు ఉండటంతో కాలీగా ఉండకుండా దాహం తీర్చాలని ఉద్దేశంతో దోమ మండలానికి చెందిన రాకొండ గ్రామ న్యూ బ్రిలియంట్ హై స్కూల్ పిల్లలంతా కలిసి చలివేంద్రం ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేస్తున్న ఈ సేవా దృక్పథాన్నీ చూసి పాఠశాల విద్యార్థులు, తల్లితండ్రులు విద్యార్థులను అభినందించారు.

# యాసంగి వడ్ల కొనుగోళ్లపై రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తాం

టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి




**దోమ, మార్చి 28 (అక్షర వెలుగు):** మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో కేంద్ర ప్ర భుత్వం వడ్లు కొనాలని రైతుల సంతకాల తీర్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హా జరైన వారు రైతులతో సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలను కేంద్ర ప్రభుత్వం కొనకపోవడంపై గ్రామీణ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు ప్రతి రైతు ధాన్యం కొనేంతతవరకు గ్రామ స్థాయిలో పోరాటం చేసేందుకు అనునిత్యం రైతులతో కలిసి నడుస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి వడ్లు కొంటామని స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని ప్రజా ప్రతినిధులు టీఆరెస్ కార్యకర్తలు, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి గ్రామ సర్పంచ్ కోళ్ళ సురేష్, ఎంపిటిసి రాఘవపురం రాములు, ఉప సర్పంచ్ రఫిక్ పాషా, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పవన్ యాదవ్, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు షేర్ ఖాన్, గ్రామస్తులు అనంతయ్య, పాషా, తాహెర్,మోహిజ్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో చిన్నారులను ఒంటరిగా ఈతకు పంపొద్దు

నారాయణపేట పట్టణ ఎస్సై సురేష్



**నారాయణపేట, మార్చి 28(అక్షర వెలుగు):** తమ పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలి. చెరువుల వద్దకు, వ్యవసాయ బావుల వద్ద ఈతకు వెళ్లే వారు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వేసవి కాలం ప్రారంభం అవుతున్న నేపధ్యంలో చిన్నారులను చెరువులు,కాలువలు, బావులు, ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్స్ వద్దకు ఎట్టి పరిస్థితులలో ఒంటరిగా పంపవద్దని ఎస్సై సూచించారు. వేసవికాలం ప్రారంభం అయిన క్రమంలో ప్రజలకు నారాయణపేట ఎస్సై సురేష్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ పట్టణ ప్రజలకు పలు సూచనలు చేశారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా చిన్నారులను ఈత కొట్టడానికి పంపించడం ద్వారా ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని సూచించారు.ముఖ్యంగా నీళ్లు పారే కాలువాలు, చెరువుల వద్దకు ఎట్టి పరిస్థితులలో ఈతకు అనుమతించవద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే సమయంలో ఆ వేగానికి కొట్టుకుపోయే ప్రమాదం ఉంటుందని అందువల్ల పారే నీటిలో ఈత కొట్టకుండా చిన్నారులను, యువకులను కట్టడి చేయాల్సిన బాధ్యత తల్లితండ్రులపైనే ఉంటుందని ఎస్సై చెప్పారు. వేసవి కాలంలో ఈత సరదాగానే ఉంటుందని అదే సమయంలో పెద్దల పర్యవేక్షణ విధిగా ఉండాలని ఎస్సై కోరారు. అదే సమయంలో వ్యవసాయ బావుల వద్ద ఈతకు వెళ్లే సమయంలో విద్యుత్ ప్రమాదాలు, బావులలో ఉండే మోటర్ల ద్వారా ఎలాంటి విద్యుత్ సరఫరా జరగకుండా చూసుకొని బావిలోకి దిగాలని ఎస్సై సూచించారు. ఈత నేర్చుకునే వాళ్లు, సరిగా ఈతరాని వాళ్లు లోతుగా ఉండే బావులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లకూడదని సూచించారు.ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్స్ లో ఈతకు వెళ్లే చిన్నారులకు సైతం తల్లి తండ్రులు, పెద్దలతో పాటు అనుభవం కలిగిన శిక్షకుల పర్యవేక్షణ ఉండే విధంగా చూసుకోవాలని ఎస్సై సూచించారు.

# అంగరంగ వైభవంగా యాదాద్రి ఆలయం ప్రారంభం

తూర్పు రాజగోపుర కలశ సంప్రోక్షణ నిర్వహించిన మంత్రి గంగుల కమలాకర్ దంపతులు

అదృష్టం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు

యాదాద్రి గొప్ప పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది: గంగుల కమలాకర్



**కరీంనగర్, మార్చి 28 (అక్షర వెలుగు):** ఇల వైకుంఠంగా, భక్తుల కొంగు భంగారంగా యాదాద్రిని గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తీర్చిదిద్దారని అన్నారు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్. నేడు ఆ దివ్యక్షేత్ర పున:ప్రారంభ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్, సహచర మంత్రులతో కలిసి పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ గొప్ప కార్యక్రమంలో ఆలయ ఏడు ద్వారాల్లో ఒకటైన తూర్పు రాజగోపురం (త్రితల గోపురంపై) కలశాల సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించే అద్భుత అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక క్రుతజ్ఞతలు తెలియజేసారు మంత్రి గంగుల కమలాకర్. తితల గోపురం అని పిలవబడే తూర్పు రాజగోపుర కలశ సంప్రోక్షణ అనంతరం మంత్రి గంగుల కమలాకర్ దంపతులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కాలంలో ఎంతో నిష్టతో, నిబద్దతతో ఏక కృష్ణశిలపై అద్భుత శిల్పకళా వైభవంతో యాదాద్రి ఆలయాన్ని పునర్నిర్మించడం సీఎం కేసీఆర్ కే సాధ్యం అన్నారు. తెలంగాణ సాంస్కృతిక, ధార్మిక చరిత్రలో యాదాద్రి చిరస్థాయిలో నిలిచిపోతుందని, దేశంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు మంత్రి గంగుల కమలాకర్. ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్య దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఆలయ సంప్రోక్షణ, పున:ప్రారంభ ఘట్టాల్లో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి శ్రీ గరుడ ఆళ్వార్ సన్నిదిలో, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామివారి సన్నిదిలో, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి తూర్పురాజగోపురం, హరీష్ రావు ఈశాన్య ప్రాకార మండపం24, తలసాని ఈశాన్య ప్రాకర మండపం 22, జగదీశ్వర్ రెడ్డి పశ్చిమ రాజగోపురం, నిరంజన్ రెడ్డి దక్షిణ రాజగోపురం, కొప్పుల ఈశ్వర్ ఉత్తర రాజగోపురం, ఎర్రబెల్లి దయాకర్ రావు ఈశాన్య ప్రాకార మండపం, శ్రీనివాస్ గౌడ్ శ్రీ విశ్వక్సేన మండపం, వేముల ప్రశాంత్ రెడ్డి వాయువ్వ ప్రాకార మండపం ఇలా ఒక్కొక్కరూ ఒక్కో ప్రాకార మండపం వద్ద కలశాల సంప్రోక్షణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

# సార్వత్రిక సమ్మెలో తెలంగాణ క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్




**కరీంనగర్, మార్చి 28( అక్షర వెలుగు):** ఆల్ ఇండియా ట్రాన్స్ పోర్ట్ జెఏసి పిలుపు మేరకు సోమవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా తెలంగాణ రాష్ట్ర క్యాబ్స్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని గీతాభవన్ సర్కిల్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెరిగిన డీజిల్..పెట్రోల్ ధరలు తగ్గించాలని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు మంజూరు చేయాలని, 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రైవేటు ఫైనాన్సియర్ల వేధింపుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ అఫ్జల్, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా పాష, ట్రెజరర్ మహ్మద్ నాహీద్, ఆర్గనైజర్ సాధిక్, జాయింటు సెక్రటరీ శ్రీకర్, కొత్తపల్లి మండల అధ్యక్షులు సందీప్, కరీంనగర్ పట్టణ ఇంఛార్జ్ లు అర్బాజ్, సంపత్ రెడ్డి, రూరల్ మండల ఇంచార్జి గోపాల పూర్ణ చందర్, సభ్యులు,అంజిరెడ్డి, జంగ అంజయ్య, కన్నయ్య, రామిరెడ్డి, గడ్డం సంపత్, సంపత్, రిలయన్స్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరిపై తెగుళ్ల ముప్పేట దాడి

ఎన్ని మందులు వాడినా ప్రయోజనం శూన్యం



**దోమ, మార్చి 28 (అక్షర వెలుగు):** పరిధిలోని ప్రస్తుత దశలో ఉన్న పైరుపై అగ్గి తెగులు ముప్పేట దాడి చేస్తున్నాయి. వీటి నివారణకు ఎన్ని మందులు వాడినా ఉపయోగం ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమ మండలము లో రైతులు యాసంగి పంటగా వరి పంటను సూమారు 15 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఇందులో 10 వేల ఎకరాల్లో వరి పంట సాగయింది.వాస్తవానికి వానాకాలంలో వరి సాగు చేసిన రైతులు నట్టేట మునిగారు. సన్నాలు సాగు చేయడంతో సుడి దోమ, ఆకుముడత పంటను తీవ్రంగా నష్టపరిచాయి. దీనికి తోడు వర్షాకాలంలో భారీగా వానలు కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో వరి ముంపునకు గురయింది. ఎలాగోలా పంట చేతికి వచ్చినా కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ఆలస్యం కావడం, ఆ సమయంలో వర్షాలు కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈతరుణంలో యాసంగి అయినా నష్టాల నుంచి గట్టెక్కిస్తుంది అనుకుంటే పంట పొట్ట దశలో తెగళ్లు ముప్పేట దాడి చేస్తున్నాయి. యాసంగిలో తెగుళ్ల తీవ్రత తక్కువగా ఉంటుంది. కానీ ప్రస్తుతం వానాకాలానికంటే మించి తెగుళ్లు దాడి చేస్తున్నాయి. సుడిదోమ, ఆకు ముడత, పేనుబంక ఇలా చెప్పుకుంటూ పోతే తెగుళ్లకు అంతే లేదు. వీటి నివారణకు రైతులు భారీగా ఖర్చు చేస్తుండటంతో పెట్టుబడి తడిసి మోపడవుతోంది. యాసంగిలో తెగుళ్ల తీవ్రత తక్కువగా ఉంటుంది. కానీ ప్రస్తుతం వానాకాలానికంటే మించి తెగుళ్లు దాడి చేస్తున్నాయి. సుడిదోమ, ఆకు ముడత, పేనుబంక ఇలా చెప్పుకుంటూ పోతే తెగుళ్లకు అంతే లేదు. వీటి నివారణకు రైతులు భారీగా ఖర్చు చేస్తుండటంతో పెట్టుబడి తడిసి మోపడవుతోంది. ఈసారి కూడా ఏడుపు ఒకటే మిగిలింది. రాములు (కౌలు రైతు) గోడుగొనిపల్లి యాసంగి పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేదు కౌలుకు మూడెకరాల్లో వరి సాగు చేశాను ఎకరాకు ముప్పై వేయ్యిలు చొప్పున మూడు ఎకరాలకు తొంబై వేయ్యిలు పెట్టుబడి పెట్టాను ఈ దోమ తెగుళ్ల ద్వారా అదనంగా పది వేయిలు మందులకు పెట్టాను ఎకరాకు 10 క్వింటాళ్ల వడ్లు రావటం కూడా కష్టం అనిపిస్తుంది పెట్టుబడి కోసం బంగారం బ్యాంకు లో పెట్టి రెండు రూపాయల వడ్డీ కి రెండు లక్షలు తెచ్చాను వాటిని ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన టిడబ్యుజెఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్.

శ్రీనివాస్ ను ఫోన్ లో పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి28 (అక్షర వెలుగు):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడ రేషన్ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కార్యదర్శి చిర్రా శ్రీనివాస్ సోమ వారం ఉదయం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డారు. మణుగూరులోని సింగరేణిలో కార్మికుల సమ్మె వార్తను కవరేజ్ చేయడానికి ఆయన మహా టీవీ రిపోర్టర్ కృష్ణతో కలిసి ఉదయం ఏడు గంటలకు బైక్ పై వెళుండగా సింగరేణి సంస్థకు చెందిన వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ రెండు కాళ్ళు ఫ్రాక్చర్ అయ్యాయి. వెంటనే అతన్ని మణుగూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. బైక్ నడుపుతున్న రిపోర్టర్ కృష్ణ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిర్రా శ్రీనివాస్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఫోన్ లో పరామర్శించారు.

# మైనర్ బాలికను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. వెంకటయ్య డిమాండ్



**పరిగి, మార్చి 28 (అక్షర వెలుగు):** పూడూరు మండలం,అంగడి చిట్టం పల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికను దుర్మార్గంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ..మైనర్ బాలిక అనుమానస్పద మరణం పై పోలీస్ అన్ని కోణలలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాలిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబానికి 3ఎకరాలు భూమి,10 లక్షలు ఎక్సగ్రేషియా వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కల్పించడంలో కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు మహిళా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఎండీ.హబీబ్, బసిరెడ్డి, కుమార్, సుధాకర్ రెడ్డి, సత్యయ్య, శేఖర్, కృష్ణ,రాంచెంద్రయ్య, నవీన్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరితంగా పట్టాచేసుకున్న వారిపై బధిత మహిళ పిర్యాధు



**మెదక్, మార్చి 28 (అక్షర వెలుగు):** సోమ వారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా యెస్.పి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం అయినది. ఈ కార్య క్రమంలో చేగుంట మండల పరిదిలోని గొల్లపల్లి జెత్రామ్ తాండాకు చెందిన కారంతోడ్ సుగుణ తన తండ్రికి తాను ఒక్కతినే కూతురునని తన తండ్రి తాగుడుకు బానిసైనాడని ఇదే అదునుగా బావించిన తమ తాండకి చెందిన వ్యక్తి తన తండ్రికి తాగిపించి తమ భూమిని కొన్నట్టుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఇట్టి విషయం తనకు కానీ తన తల్లికి కానీ తెలియదని ఇదెంటని అడిగితే బెదిరిస్తున్నారని అట్టి వారిపైన చట్టపరమైన చర్య తీసుకోని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని చేగుంట యెస్.ఐకి సూచనలు చేయటం జరిగింది. అలాగే శివంపేట మండలం తాళ్లపల్లి తాండాకు చెందిన గూగులోత్ జగిని, బీమ్లా, రవీందర్ లను వాళ్ళ అన్నవదినలు ఆస్థి పంపకాలు అయినప్పటికి తమ ఆస్థిని అమ్మనియకుండా ఇబ్బందిపాలు చేస్తున్నారని ఇదెంతని అడిగితే నానా భూతులు తిడుతూ చంపేస్తామని బెదిరిస్తున్నారని తమను రోజువారీ పనులు కూడా చేసుకొనియకుండా గొడవపడుతున్నారని తమని మానసికంగా ప్రశాంతంగా ఉండనీయటం లేదని కావున తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని శివంపేట యెస్.ఐ.కి సూచనలు చేయటం జరిగింది. సోమ వారం జిల్లా నలుమూలల నుండి పలు ఫిర్యాది దారులు రావడం జరిగినది.

# జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బిటిపిఎస్ నిర్మాణ కార్మికులు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి28 (అక్షర వెలుగు):** సోమ వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండల పరధి లో చిక్కుడుకుంట గ్రామంలో గల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నందు బిటిపిఎస్ నిర్మాణ కార్మికుల అధ్వర్యం లో జరిగిన జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతు పలికిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి, ప్రవేటీకరణను రద్దు చేయాలి,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. కార్మిక హక్కులను కాపాడాలి, స్కీం వర్కర్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ కి కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలి, మార్చి 28,29 రెండు రోజుల జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొని, సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొలమురి రాజు గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం కార్మికుల యొక్క పొట్ట కొడుతున్నారు అని అన్నారు. కరోనా సమయంలో నిర్మాణ కార్మికులు చేసినటువంటి సేవను మరువలేనిదన్నారు. బి టి పి ఎస్ లో నిర్మాణ కార్మికులు చాలి చాలని జీతంతో మరియు 12 గంటలు వెట్టిచాకిరి చేస్తున్నారు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జెన్కో సంస్థ కార్మికులును దృష్టి లో ఉంచుకుని శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్యుఐ లీడర్ షేక్ ఆరీఫ్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం శ్రీను, బనోత్ అనిల్ కుమార్, రౌతు రమేష్, వెంకటేష్, శ్రీకాంత్ మరియు నిర్మాణ కార్మికులు మరియు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధనురా మాజీ సర్పంచ్ మన్నె యాదగిరి పార్థివ దేహానికి పూలమాలవేసి సంతాపాన్ని తెలిపిన మెదక్ జిల్లా కో ఆప్షన్ నెంబర్ యూసుఫ్



**టేక్మాల్, మార్చి28 (అక్షర వెలుగు):** మండల పరిధిలోని దన్నురా గ్రామా మన్నే యాదగిరి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు ఆయనను హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం రోజున మృతి చెందాడు ఆయన మృతి చెందడంతో టిఆర్ఎస్ పార్టీ లో ఒక మంచి నేతను కోల్పోయాము అని శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ యాదగిరి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. భౌతికకాయానికి నివాళులు అర్పించిన మెదక్ జిల్లా కొప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్ మరియు అతనివెంట శ్రీధర్ చారి కుసంగి మాజీ సర్పంచ్ మోగులరెడ్డి కొండా రవి వెంకటాపురం సర్పంచ్ లచ్చగౌడ్ శబద్ తండా కిషన్ సర్పంచ్ రాజు ఏళ్లుపెట్ శ్రీనివాసరెడ్డి ,రంజిత్ రెడ్డి కద్లూర్ సర్పంచ్ యాదయ్య గణేష్ , ఎల్లంపల్లి కిష్టయ్య, మరియు తెరాస సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి28 (అక్షర వెలుగు):** సోమ వారం సిఐటియు ఆధ్వర్యంలో బూర్గంపాడు మార్కెట్ యాడ్ నుండి భారీ ప్రదర్శన చేస్తూ బూర్గంపాడు తాసిల్దార్ గారికి వినతిపత్రం ఇచ్చానాము అనంతరం సి ఐ టి యు మండల కన్వీనర్ బర్ల తిరుపతియ్య అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం. బాల నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొస్తుందని ఈ దేశంలో ఉన్న సంపద వనరుల్ని టోకున అమ్మే స్తుందని అన్నారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మికులు ప్రజలు రైతులు అందరూ కలిసికట్టుగా పోరాటాలు చెయ్యాల్సిన అవసరం ఉందని అన్నారు లేకపోతే దేశానికి పెద్ద ప్రమాదం ముంచుకొస్తుందని పెట్రోల్ గ్యాస్ డీజిల్ ఇతర నిత్యావసర సరుకుల పై తీవ్రమైన భారాలు మోపుతున్నారని వెంటనే ఈ విధానాల్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో భయ్యా రాము నిమ్మల అప్పారావు గుంట కృష్ణ రాయల వెంకటేశ్వర్లు కొమరం సత్యనారాయణ అనసూర్య నాగేశ్వరావు యాకోబు చారి తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన కు విరాళాలు ఇచ్చిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం



**ములుగు, మార్చి28 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో ఏప్రిల్ 5వ తేదీ నుండి బొడ్రాయి ప్రతిష్టాపన ప్రారంభం కాబోతున్న సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ తేల్ల హరి ప్రసాద్ గారికి ఈ యొక్క బొడ్రాయి ప్రతిష్టాపనకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరఫునుంచి 10116 రూపాయలు అందించడం జరిగింది ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్ మాట్లాడుతూ ఊరికి బొడ్రాయి స్థాపన జరగడం అనేది ఎంతో అంగరంగ వైభవ మహోత్సవంగా జరిపించ వలసిన పండుగ కాబట్టి ఈ యొక్క పండుగ కు మా కుల సంఘం తరఫునుంచి 10116 రూపాయలు అందించడం ఆనందంగా ఉంది అని చెప్పి అన్నారు ఈ కార్యక్రమంలో సోనయిల బిక్షపతి చిక్కుల వెంకటేష్ జంపాల అనిల్ మరియు బొడ్రాయి కమిటీ సభ్యులు సత్తు భద్రయ్య పడిదల సాంబయ్య ఏనుగుల సాంబశివరావు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు రేగోడ్ మండలంలో రక్త దాన శిబిరం ఏర్పాటు




**అందోల్, మార్చి28 (అక్షర వెలుగు):** నియోజకవర్గం రేగోడ్ మండలంలోని తేది 29 .03.22 నాడు ఉదయం 10:00 గం,, నుండి (మంగళ వారము) రేగోడు పోలీస్ స్టేషన యందు జిల్లా పోలీస్ ఉన్నతాధికారి ఎస్పి రోహిణి ప్రియదర్శిని సూచన మేరకు రక్త దాన శిబిరం ఏర్పాటు చేయునయినది. ఇట్టి కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరుపబడును. కావున మండల నాయకులు చొరవ తీసుకుని యువకులను రక్త దాన శిబిరం లో పాల్గొనేలా చూసి రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాం. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవసరం ఉన్నప్పుడు ఒక యూనిట్ రక్తం ఉచితంగా అందజేస్తారు, మీ బ్లడ్ ప్రొఫైల్ టెస్ట్ చేసి కార్డ్, గ్రూప్ తో సహా మీకు ,మీ చిరునామా కు పంపించ బడుతుంది. మండల యువకులు, ఆటో డ్రైవర్లు, నాయకులు, రక్త దాన శిబిరం లో పాల్గొని మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపి విజయవంతం చేయగలరని రేగోడ్ సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు.

